# భవిష్యత్తు తరాలకు విద్యార్థులే మూలస్థంభాలు

## కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామహరాజు



### ముగిసిన సమ్మర్ క్యాంప్

**నారాయణఖేడ్ మే 19 (సిరి న్యూస్)**

శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ సంస్కార సాధన వర్గ (సమ్మర్ క్యాంపు) సమారో కార్యక్రమం సోమవారం దిగ్విజయంగా నిర్వహించారు. కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామహరాజు విచ్చేసి అనుగ్రహ భాషణం చేశారు. ఈనాటి సమాజం భవిష్యత్తు తరాలకు విద్యార్థులే మూలస్థంభాలు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉత్తమ సంస్కారంతో తీర్చిదిద్దాల అన్నారు. 21 రోజులపాటు సాగిన ఈ సంస్కార సాధన వర్గలో శిశు నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నీతి పద్యాలు ,శ్లోకాలు, భగవద్గీత శ్లోకాలు, క్రీడలు కళాత్మక విషయాలైన చిత్రలేఖనం, లీఫ్ ఆర్ట్ ,శాస్త్రీయ నృత్యం, అభినయ గేయాలు, యోగ్ చాప్, డంబుల్స్, కర్ర సాము, కోలాటం, చెక్కభజన, తదితరములు విద్యార్థులు శోభాయమానంగా ప్రదర్శించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన స్వప్న , గుండు శివకుమార్,మంత్రి అనిల్ కుమార్ ను సన్మానించారు. చంద్రశేఖర ఆచార్య విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. వారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఎంత చక్కటి కార్యక్రమాలను నేర్పిన ఆచార్య బృందాన్ని కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు సాంబయ్య గారి నారాయణ ఉపాధ్యక్షులు దారం వీరేష్ లింగం, కోశాధికారి వెంకటరమణారెడ్డి, పాఠశాల కార్యదర్శి డాక్టర్ అర్రం చంద్రశేఖర్, సహకార దర్శి శివ రాజు, పూర్వాచార్యులు డాక్టర్ రాజయ్య, వీరారెడ్డి, పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాపన్నపేట మే19 సిరి న్యూస్**

నాగుసానిపల్లి గ్రామ పరిధిలో ఇటీవల మరణించిన అంతు పోచమ్మ కుటుంబానికి సోమవారం .వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడుపా యల శ్రీనివాస్ గౌడ్ ,సాయివర్ధన్ గౌడ్ సోమవారం అంతు పోచమ్మ కుటుంబ సభ్యులను కలిసి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, సాయివర్ధన్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా మరణించిన వారి కుటుంబాలకు తమ వంతు సహాయంగా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దండోల్లసామెల్, పైతర భూపాల్, బ్యాగరి యాకోబు, తొగిట శేఖయ్య, వెంకట గాంధీ, మెతుకు మల్లేశం, సూర్య సింహ, మేదరి యాదగిరి పాల్గొన్నారు.



# హత్నూర నూతన ఎస్సైగా శ్రీధర్ రెడ్డి

**హత్నూర, మే 19,(సిరి న్యూస్)**



సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐగా ఏ. శ్రీధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# పిఎసిఎస్ సీఈవోకు జన్మదిన శుభాకాంక్షలు

**శివంపేట్, మే 19 (సిరి న్యూస్ )**



శివంపేటమండల ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం సీఈవో మధు జన్మదిన సందర్భంగా. చింతల వెంకట్ రామిరెడ్డి యువ సేన సభ్యు లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# రైతులకు మంచి సేవలు అందించాలి

## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరసమైన ధరలకు ఇవ్వాలి: నాగేష్ షెట్కార్

**నారాయణఖేడ్ మే 19 (సిరి న్యూస్)**



నారాయణఖేడ్ మండల్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో వడ్ల ఆనంద్ బ్రదర్స్ కు చెందిన భూలక్ష్మి ఫెర్టిలైజర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్‌ను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మంచి సేవలు అందించాలని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరసమైన ధరలకు అందించి రైతుల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో థాయిర్ హలీ, సురేష్ దొర, వడ్ల కిష్టయ్య, బావుగి శివకుమార్, గుండన్న తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న గుర్రపు మచ్చేందర్

**నారాయణఖేడ్, మే 19 (సిరి న్యూస్)**



నిజాంపేట మండలం చంద్రనాయక్ తండాలో భవాని మాత సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జి.ఎం.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు రాములు నాయక్, అనతంపల్లి మాజీ సర్పంచ్ రవి నాయక్, డీజే నారాయణ తదితరులు ఉన్నారు.

# ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ప్రారంభం

**సంగారెడ్డి, మే 19 (సిరి న్యూస్):**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించుచున్న ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ లీగ్ మ్యాచ్ లు సోమవారం సంగారెడ్డి, సిద్దిపేటలో ప్రారంభం అయ్యాయి.ఈ మ్యాచ్ లు టుడే ఫార్మాట్‌లో జరుగును. మొదటి మ్యాచ్ సిహెచ్ . కోనాపూర్ ఎం.ఏ క్రికెట్ గ్రౌండ్‌లో సంగారెడ్డి ఏ, సంగారెడ్డి బి జట్ల మధ్య జరుగు చున్నది. మొదట బ్యాటింగ్ చేసిన సంగారెడ్డి బి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 43.3 ఓవర్లలో 220 పరుగులకు ఆలౌట్ అయ్యింది. సంగారెడ్డి బి జట్టు బ్యా టింగ్‌లో రాహుల్ 101, నవీన్ 53 పరుగులు చేశారు, సంగారెడ్డి ఏ జట్టు బౌలింగ్ లో దీక్షిత్ 4 వికెట్లు తీశారు. అనంతరం ఇన్నింగ్స్ ప్రారం భించిన సంగారెడ్డి ఏ జట్టు 16 ఓవర్లలో 74 పరుగులకు ఆలౌట్ అయ్యింది.సంగారెడ్డి బి జట్టు బౌలింగ్ లో యోగేశ్వర్ టకూర్ 5 వికెట్లు, విక్రమ్ రాథోడ్ 3 వికెట్లుతీశారు. సంగారెడ్డి బి జట్టుకు 146 పరుగుల ఆధిక్యంలభించింది. సంగారెడ్డి బి రెండవ ఇనింగ్స్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 24 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేసింది. సంగారెడ్డి బి.టీం బ్యాటింగ్‌లో శ్రీధర్ 39, రాహుల్ 63 నాట్ ఔట్ గా ఉన్నాడు. మంగళవారం రెండవ రోజు ఆట కొనసాగనుంది.